# రెండు (నెలకు) వారాలు



—'శ్రీమాబిందు'

పల్లెటూర్లో తల్లితన్న పదిమందిలో తనూ ఒకతై అంతమందిలోనైనా అల్లారుముద్దుగా పెరిగి హైదరాబాదులో ఒక పెద్ద ఆఫీసులో చిన్న ఉద్యోగస్తుని భార్య అయింది జగదంబ. భర్త ఈశ్వర్‌కి జగదంబ అని పిలవటం యిష్టం లేక ముద్దుగా అంబిక అని పెట్టుకున్నాడు. కాపురాని కొచ్చింది అంబిక.

రాగానే ఒక్కగది నూటయిరవై అనగానే నోరు తెరిచింది. యిక్కడంతే అని పైప్ ఏ టైమ్‌కు వస్తుందో, కూరలు ఏ టైమ్‌లో వస్తాయో వగైరాలన్నీ చెప్పారు. అతను తెల్పుకుంది రెండు నెలల క్రితమే అయినప్పటికీ ఎన్నో రోజులనుంచీ తెల్సినవాడిలా పోజు కొట్టాడు.

భర్త జీతం తనకుతెల్సు ఎనిమిదివందలు అని ఎవరో చెబుతుంటే విన్నది పెళ్ళిలో. అమ్మాయి బాగుందని కాస్త కట్నం తక్కువైనా యిష్టపడి చేసుకున్నారు జగదంబని. యింటినుంచీ తెచ్చుకున్న బియ్యం, పప్పు, కారం యిలాంటివాటితో వెళ్ళ దీసింది. రోజూ ఏదో ఒక టిఫిన్ చేస్తూ, భర్తే దైవం అన్నట్లుగా అతను అడగకముందే అతను డబ్బుకోసం యిబ్బందిపడుతున్నాడేమో అని గ్రహించినదానిలా రెండొందలు తీసి యిచ్చింది.

ఇద్దరూ ఒక్కటై సంతోషంగా రోజులు వెళ్ళదీస్తున్నారు. నాలుగు సంవత్సరాలు గడిచాయి. అంబిక అమ్మ అయింది యిద్దరు పిల్లలకు. హెల్త్ బాగాలేదని ఆపరేషన్ చేయించుకోలేదు. ఈశ్వర్ సేమ్‌జాబ్, సేమ్‌శాలరీ, ఏమీ ఎదుగుదలలేదు. హైద్రాబాద్ జీవితం ఎంతో బోర్ అన్పించ సాగింది. ఎవరూ లేనప్పుడు ఏం జీవితమో అని ఏడుస్తుంది కూడా. అక్కలు, అన్నల లాగా తనూ వ్యవసాయాన్ని నమ్ముకుంటే బాగుండేదా? జనార్ధన్ బావను తను చేసుకోనంది. అనాడేమో, పొలాలు, పాలుకాచటం, పెద్ద పెద్ద వంటలు చేయటం తన వల్లగాదు, తను ఉద్యోగస్తుణ్ణి చేసుకోవాలి అని అనుకుంది, చేసుకుంది, ఫలితం ఎంతో విసుగు. అక్కడైతే పిల్లల్ని పట్టుకో టానికి మనుషులు. ఇక్కడ వారితో యింత చాకిరీ చేసుకోవాలి. పైగా కడుపులో ఎప్పుడూ నక నకే.

అన్నీ కొనటమేనాయే, ఎంతో దూరంగా వున్న వాళ్ళలా పంపుతారు తనకి. పండగకు పిలుస్తారు గౌరవంగా. తృప్తిగా బట్టలు పెడతారు. అక్కడికి యిక్కడికి తేడా చూసుకుంటూ రోజులు వెళ్ళ దీస్తుంటే సావిత్రినుండి లెటర్ వచ్చింది.

'ఇక్కడ నాకు పెళ్ళి చేయబోతున్నారు. మీవారికి ఎవరైనా తెల్సి వుంటే నాకోసం ట్రై చేయరాదూ. నీ మేలు జన్మలో మర్చిపోలేను. ఆస్తి అక్కర్లేదు. ఉద్యోగం వుంటే చాలు. నాలుగువందలైనా చాలు. తృప్తిగా బ్రతుకుతాం ప్లీజ్.'

బాధగా నిట్టూర్చింది జగదంబ. వెంటనే లెటర్ వ్రాయసాగింది.

'ముద్దబంతి పూవులా వుండే నువ్వు వసివాడటం తప్ప ఏం లేదిక్కడ. అతను యింటర్ పాసైనా దన్నవు. ఎంతో పొలం వుంది. అదంతా పేద్యం చేసుకుంటూ రాణీలా బ్రతుకు. కోరి కష్టాలు తెచ్చు కోకు. బండిలో మూడుమైళ్ళు వెళ్ళి సినిమా చూసి వచ్చినంత (ఆనందం కాళ్ళు నెప్పులు పుట్టగా నిలబడి నిలబడి విసిగిపోయి సినిమా చూడటంలో వుండదు.

నువ్వడిగావు గాబట్టి చెబుతున్నాను. తర్వాత నీ యిష్టం. నేను గడుపుతున్న జీవితం నీకు తెల్పు తున్నాను.

నెలకు నాలుగువారాలు. కానీ మాకు నెలకు రెండేవారాలు. అదేమిటి అనుకుంటున్నావా? మిడిల్‌క్లాస్‌వారికి రెండే రెండువారాలు. మొదటి వారం గోల్డెన్‌వీక్. అంటే బంగారంలాంటి వారమన్నమాట. తర్వాత మూడువారాలు గలిపి బరన్‌వీక్. ఇనుప హస్తాలలో చిక్కుకుపోయిన వారాలవి'

ఉత్తరం రాస్తున్న జగదంబ ఆలోచనలో పడింది. ఆ ఆలోచనల్లో ఆమె జీవితం ప్రతిబింబి స్తుంటే ఇక ఉత్తరం ఏం రాస్తుంది?

*

## గోల్డెన్ వీక్ :

సాయంత్రం ఈలవేసుకుంటూ హుషారుగా వచ్చాడు ఈశ్వర్. పిల్లలను కడిగిన ముత్యాల్లా తయారుచేసి వుంచింది అప్పటికే. యిద్దర్నీ ముద్దు పెట్టుకుని సన్నగా ఈలవేస్తూ కిచెన్‌లోకి వచ్చాడు. బియ్యంలోని మట్టిపెళ్ళలు ఏరుతున్న భార్యను వెనకనుంచీ చుట్టూ చేతులు వేస్తూ వొదుపుకున్నాడు.

"చాల్లెండి సరసం. పిల్లలొస్తారు." అని గునిసింది జగదంబ.

"త్వరగా స్నానంచెయ్."

"ఎందుకో."

"ఎందుకా, ఎందుకో తర్వాత చెప్తాను." అని గట్టిగా ముద్దుపెట్టుకుని "ఇదిగో స్వీట్స్, పూలు" అని కర్చీఫ్ మూట అందించాడు.

జగదంబ మనసు ఉయ్యాలలూగింది. ఎన్ని రోజులలో లేని సిగ్గు రానిసిగ్గు ఈరోజు మనసును కమ్మేసింది. స్నానంచేసి తెల్లచీర, జాకెట్ వేసుకుంది. మల్లెపూలు పెట్టుకుని, స్నానం చేసి వచ్చిన ఈశ్వర్‌కి కాఫీ అందించింది. భార్యవైపు చూశాడు. చిక్కిపోయి వున్న ఆమె నవ్వింది. మొదటిరోజుల్లో ఆ నవ్వు మళ్ళీమళ్ళీ చూడా లన్పించేది. యిప్పుడు ఎందుకో...ఎందుకో బాధగా వుంటుంది.

పిల్లలకు స్వీట్స్ యిచ్చి తాము తిన్నారు. ఆ రాత్రి జ్ఞాపకం వుంచుకునేలా గడిపారు. మానసికంగా తృప్తిగా.

తెల్లవారింది. రెండొందలు తీసికెళ్ళి యింటి

వారికిచ్చారు.

"చూడండి ఈశ్వర్‌గారూ, మాకు అర్జంటుగా అవసరం వుంది. యిల్లు ఖాళీ చేయాలి. బందరు నుండి మా అమ్మాయి అల్లుడు వస్తున్నారు."

"అలా అంటే ఎలాగండీ, ఎంత పెంచమంటారు. అదే ఎంత పెంచుతున్నారు?" అతను మధ్యమధ్య యిలా అనటంలో అంతరార్థం తనకు తెల్సు. నూటయిరవై యిల్లే యిప్పుడు రెండొందలు అయింది. యిదివరకు రూమ్‌కు చిన్నకిచెన్. దీనికే రెండొందలు అనుకుంటే మళ్ళీ పెంచుతున్నారా?

'యిప్పట్లో పెంచంలెండి మరో ఏభై', అజ్ఞ.

'ఏభై అయితే కష్టం మరో పాతికైతే,' నసుగుతూ.

"మీరు ఖాళీచేసిన మరో నిముషం మూడొందలకు దిగుతారు." సిటీలో యిల్లున్న ప్రతి ఓనరూ చిద్విలాసం.

నిట్టూర్చి సరేనని వచ్చాడు.

జగదంబ బాధగా నిట్టూర్చింది విషయం విని. "నిజమే నాలుగువందల రూపాయలకు అద్దెకున్న వాళ్ళకు యిది తక్కువేగదా. వస్తారు. అందుకే యిస్తానన్నాను, తప్పదు. అదేమిటి అంబికా ఇంతబాధ – నువ్వనే ఐరన్‌వీక్ స్టార్టయిందనా, యింకెక్కడ. యింకా ఆరొందలున్నాయి మన దగ్గర." బాధగా నవ్వాడు ఈశ్వర్.

ఆరాత్రి సినిమాకెళ్ళారు. ఆటోలలో అంత దూరం వెళ్తే హౌస్‌ఫుల్ అయితే అని భయం జగదంబకు. వద్దని అంటే 'మనం యింకా ముసలి వాళ్ళ అవుతాం. యిప్పటికే సగం అయ్యాం అని ఏవేవో అని బయల్దేరదీస్తాడు. ఒక్కోసారి దొరుకుతాయి. ఒక్కోసారి డబ్బులు పారేసినంత బాధ.

తెల్లవారి పాలవాడికిచ్చారు, అతను ఆఫీసుకు వెళ్ళగానే క్యూలో నీరసంగా నిలబడి రేషన్ తెచ్చింది. షుగర్ యిస్తానన్నాడు రేపు, మళ్ళీ క్యూలో నిలబడింది తెల్లవారి, కిరాణంసామాను తెచ్చిందీ ఆ రోజే.

యిక్కడికి వచ్చిం తర్వాత కొన్నది ఫాన్ ఒక్కటే. అదైనా రెండోపాప పుట్టినప్పుడు అదీ యిన్‌స్టాల్‌మెంట్‌లో.

ఇలా ఎన్నో ఎన్నెన్నో. అయిపోయిందా వారం. ఒక సినిమా, ఆరుమూరల మల్లెపూలు, ఐదు రూపాయల స్వీట్స్, ఓ దంపతులిద్దరిని భోజనానికి పిల్చి ఆనందంగా గడవటం మధ్య.

*

నవ్వాడు ఈశ్వర్, ఏమిటన్నట్లు చూసింది జగదంబ.

"గోల్డెన్‌వీక్ అయిపోయిందిగదా అని."

"అవును యిక తూచి తూచి ఖర్చుపెట్టాలి."

"నీకు నెలకు రెండేవారాలు గాని, నాకు మాత్రం నాలుగు."

"ఏమిటో అవి."

"మొత్తం అయిపోలేదుగామరీ, యిది సిల్వర్ వీక్ మనకు. అంటే వెండి వెలుగులు ఇంకా వున్న వారం. లే, యింకో పిక్చర్‌కు వెళ్దాం."

"పిక్చరా?" భయంగా చూసింది.

"పిక్చర్‌కంటే పిల్లలకు పాలడబ్బా వస్తుందంటావా ఎలాగో చూద్దాంలే పద పద." తప్పని సరై వెళ్ళింది. వెళ్తూ వెళ్తూ మల్లెపూలు కొన్నాడు. థియేటర్లో పిల్లలకోసం చిప్స్.

'యింక నయం కొన్నాళ్ళుపోతే దీనికో టిక్కట్ కొనాలి. యిప్పుడంటే పర్వాలేదుగాని.' పాలుత్రాగుతున్న పసిదాన్ని చూస్తూ అనుకున్నాడు. ఆ రాత్రి రాగానే ఎంత డబ్బుందో లెక్క చూసుకుంటున్న ఈశ్వర్‌ని కోపంగా చూసింది.

యింట్లో వున్న సామానుతో టిఫన్లకనీ అంతో యింతో స్వీట్స్ అనీ అవుతూనే వున్నాయి. ఆవారం ఫర్వాలేదు అన్నట్లుగా గడిచింది.

ఆ రాత్రి కేలండర్ చూసి నవ్వాడు ఈశ్వర్.

"రేపు మరోవారం ఆరంభం" అన్నాడు. అతనికది బ్రాస్‌వీక్ అట. అంటే ఇత్తడివారం పైసలుంటే తళతళ. లేకుంటే తోమని బిందెలా వుంటారట.

ఆరోజు పాపకు కొంచెం జ్వరం. భయపడింది జగదంబ.

"నీకో నాకో రాక పాపకొచ్చిందే వెధవ జ్వరం" విసుక్కున్నాడు ఈశ్వర్. ముఖం తిప్పుకుంది జగదంబ.

"మనమైతే ఏ టాబ్లెటో వేసుకుంటాము. పిల్లలతో వ్యవహారం. ఛ ఛ నా దగ్గర పదిహేనే వున్నాయ్. నీదగ్గరేమైనా వున్నాయహ?"

ఎంతో కసి అన్పించింది. కోపం లావాలా పొంగింది.

"మీరెప్పుడిచ్చారని."

"అహా....అంతో యింతో మిగులుస్తావ్‌గా అని."

నిజంగా మిగులుస్తుంది జగదంబ, ఎంతో పొదుపుచేసి.

"లేవు" అంది విసుగ్గా.

"ఈ అర్ధరాత్రి ఎవడిస్తాడు," మాటా మాటా పెరిగింది. "ఉంటే వుంటుంది పోతే పోతుంది" అన్నాడు పెద్దగా.

"అరవకండి ప్రక్కవారు వింటారు. కని పోగొట్టుకోవటం అదో గొప్ప అనుకోకండి.

## వనిత మాటల కొలువు 109

సరైన సమాధానం :

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 జ్యో | తి | 2 ష | 3 ము | ■ | 4 డా | 5 ప | 6 ల |
| త్స్న | ■ | 7 ష్టి | ఇ | ■ | ■ | 8 లు | చీ |
| ■ | ■ | ■ | 9 ను | 10 డి | ■ | వు | ■ |
| 11 గా | 12 బు | ■ | ■ | 13 గు | 14 బు | రు | ■ |
| 15 రా | ధ | ■ | ■ | ■ | ద్భు | ■ | ■ |
| 16 బ | వా | ■ | ■ | 17 బృం | ద | ■ | 18 పా |
| 19 ము | ర | 20 ళి | ■ | ■ | ము | ■ | క్షి |
| ■ | 21 ము | అ | జ | ■ | ■ | 22 మ | మ |

ఈ సమాధానంతో సరిపోయే సమాధానం రాసిన వారు పదిహేను మంది–వారు.:

1. బి. నాగమణి, కాజీపేట 2. జి. కల్యాణి, బొరిగుమ్మ 3. బి. లక్ష్మీరావ్, దుర్గాపూర్ 4. కె. సావిత్రి నాగజ్యోతి, వెలుగోడు 5. సి. సాలమ్మ, ఉరవకొండ 6. ఎస్. గోదావరి, జమ్మలమడుగు 7. ఎమ్. భాగ్యలక్ష్మి, విశాఖపట్నం 8. డి. లక్ష్మి నరసమ్మ, తెనాలి 9. ఎమ్. మంజుల, అనంతపురం 10. సిహెచ్. సరోజ, కోసగూరు 11. ఏ. సరోజినిదేవి, రాజమండ్రి 12. ఎస్. ఆర్. పద్మావతి, అనంతపురం 13. జి. వసంత, పేరంటూరు 14. సావిత్రమ్మ, హొసూరు 15. పి. బాలా త్రిపురసుందరి, పెరవలి పాలెం

**బహుమతి మొత్తం రూ. 200 లు వీరికి సమానంగా పంచి అందజేస్తున్నాము.**

అందరూ సానుభూతి చూపిస్తారనుకోకండి. ఛీ. అంటారు. ఆరోజు యిరవైతగిలేశారు. ఎందుకు సినిమా.''

ఆమె అడుగుతున్న తీరుకు టేబుల్‌పై వున్న ప్లాస్టిక్ పూలకుండీ విసిరి క్రింటికి కొట్టాడు. పగిలిపోయింది భళ్లున.

జగదంబ కోపం దిగమ్రింగుకుని బ్రీఫ్‌కేస్‌లో వుంచిన యిరవైనోటు తెచ్చియిచ్చింది. ముడుచుకున్న ముఖం వికసించింది. హాస్పిటల్‌లో యిరవై అయ్యాయి. రాకపోకలకు ఐదు.

ఆరాత్రి ఆమెను దగ్గరికి తీసుకుని 'సారీ' అన్నాడు. ముభావంగా చూసింది.

''ఏమిటి ఆలోచన.''

''ఏంలేదు, మీ ముఖం మీ భాషలో తోమిన బిందెలా కన్పిస్తుంటేనూ.'' గలగల నవ్వాడు ఈశ్వర్, సన్నగా నవ్వింది జగదంబ.

## ఐరన్ వీక్ :

ఈ వారంలో అన్నీ చిరాకులే. సామాన్లు అయిపోతాయ్. పిల్లల ఏడుపులు, వారికి దెబ్బలు. భర్త భార్యను విసుక్కోవటం, ఈమె అనగలిగితే అనటం లేదా మనసులో బాధ.

ఎంతో కటకట ఈ వారం. కూరగాయలకు బాధ, పూలు కొనుక్కోవటమే వుండదు. డబ్బులుండవని కాదు, ఆ అర్ధరూపాయితో కూరకొనవచ్చని—

ఆరోజు కూరలేక పచ్చడి జాడీ తుడిచి వేరేతీసి కడుగుదామని పట్టుకుంది. అంతే, జారి భళ్లున శబ్దం అయ్యేలా పగిలింది. పిల్ల వచ్చింది అక్కడికి. పాపను రెండంటించి అవన్నీ తీసింది. సాయంత్రం వచ్చిన ఈశ్వర్ విషయం తెల్సుకుని అంతెత్తున ఎగిరాడు. అంత నాజూకేమిటని, ఎక్కడుంటుంది ఆలోచన అని. నాజూకా కాదు నిస్సత్తువ. ఆలోచనా, ఆలోచనగాక ఏముంది ఈ జీవితానికి. ఏదో బ్రతకాలిగాబట్టి తినాలి. తినటం ఎందుకంటే వండుకున్నాంగాబట్టి అన్నట్లుగానే వుంటుంది. ఈ వారం అంతా బాధ, చిరాకు, కోపం, దుఃఖం యివన్నీ ఒకదానివెంట ఒకటి తరుముకుంటూ వుంటాయి. ఊరికి వెళ్లాలంటే గడగడ. యింటి అద్దె అంత అవుతుంది వచ్చేసరికి. జగదంబ ఆలోచనలకు ఫుల్‌స్టాప్ పడింది. తేరుకుని ఉత్తరంలో ఆ ఆలోచనలకు స్థానం కల్పిస్తూ—

*

డియర్ సావిత్రి....

అంతా యిలా వుంటారనిగాదు. నా అనుభవం వ్రాస్తున్నాను. యిద్దరు పిల్లలతో మేమిద్దరం బ్రతకలేకపోతున్నాం. ఆయన ఎంతో మంచివారు. నన్ను ఎంతో ప్రేమగా చూస్తారు. కానీ పరిస్థితులు మా యిద్దరి మధ్య నిలబడి విర్లిప్తంగా తయారయేలా చేస్తున్నాయి. యిది యిలా ఖర్చుపెట్టాలి అని అనుకుని లిస్ట్‌వ్రాసుకుని మెయిన్‌టెయిన్ చేస్తుంటేనే యింత బాధగా వుంది. మరి కొంత మంది అంత సరదాగా ఎలా వుండగల్గుతున్నారో అర్ధంగావటంలేదు. మేము చేస్తున్న మంచి పని పిల్లల పేర్లపై చెరో ఏభై వేస్తున్నాం. అంతే. సిటీలో ఎంతో సంపాదిస్తున్నట్లుగా వుంటుంది అందరి భావన. కానీ ఆ ఊహ తప్పు.

ఎంతో ధైర్యం చెప్పుకుంటున్నా శారీరకంగా మానసికంగా హెల్దీగా వుండలేకపోతున్నాం. నిన్ను బెదరగొట్టటం కాదు. పరిస్థితి తెల్పుతున్నాను. వారేమంటారో తెల్సా, 'మీవైపుకు వెళ్ళి ఓ పది ఎకరాలు కౌలుకు తీసుకుని పండిద్దామా' అని. ఏదో మాటగాని అందులో అ. ఆ. లు కూడా తెలియదు వారికి. నువ్వేమంటావో. నెలకు రెండువారాలా? నాలుగా, నాకైతే రెండేవారాలు. మావారికి నాల్గు వారాలనుకో. యింకా ఎడ్జెస్ట్‌కావాలి సావిత్రీ నేను. అంత నెమ్మది దాన్నిగదా! నాకూ ఎంతో కోపం వస్తుంది మధ్య మధ్య. మధ్య తరగతి కుటుంబాలు ఎన్నో నలిగిపోతున్నాయి ఈ సిటీలో ఖర్చులు తట్టుకోలేక. నేను ఉద్యోగం చేద్దామనుకున్నాను. చేశాను రెండునెలలు నూటఏభై నెలకు చొప్పున. కానీ ఇంకా బలహీనం అయిపోయాను. వద్దన్నారు.

రిప్లై యివ్వు వెంటనే—'అని రాస్తూ వంటింట్లో అన్నంగిన్నె స్టవ్‌మీద పెట్టిన సంగతి గుర్తొచ్చి అటు వెళ్ళింది. అన్నం వార్చుతున్న జగదంబకు గదినుండి గలగల నవ్వు విన్పించింది. గిన్నె అలా వుంచి వెళ్ళి చూసింది. ఈశ్వర్ తను సావిత్రికి రాసిన ఉత్తరం చదివినట్లుగా తెల్సుకుంది. దగ్గరకు రమ్మనట్లు సైగచేశాడు. వెళ్ళింది. ఆమెను దగ్గరికి తీసుకుని ఆప్యాయంగా ముద్దుపెట్టుకున్నాడు.

''యిదిగో జీతం డియర్, నీకో గుడ్‌న్యూస్, నెలకు మూడొందలు చొప్పున పార్ట్‌టైం జాబ్ దొరికింది.'' 'అలాగా' అనబోయి ఆగిపోయింది. తెల్సు ఈశ్వర్‌కు. యింకా స్ట్రెయిన్ అవుతాదేమో అనే ఆమెబాధ.

''యిలా అయితే ఎప్పుడూ యింతే, మీ ఫ్రెండ్స్‌కు నీ లెటర్స్ ఇలాగే వ్రాస్తావ్...మరికాస్త సంపాదిస్తే....''

''ఎంత సంపాదించినా ఖర్చు పెరుగుతుందేగానీ తగ్గదు. నెలకు నాలుగువారాలు ఎంత సహజమో యిదీ అంతే.'' అంటున్న భార్యను జాలిగా చూశాడు.

మళ్ళీ మొదలు – ఆ రాత్రి సినిమాకు బయల్దేరారు .... స్వీటూ, మల్లెపూలు మర్చిపోయి. □



నా గురించి:

''మా స్వస్థలం కోదాడ. (నల్లగొండ జిల్లా) ప్రస్తుత నివాసం మణుగూరు (ఖమ్మం జిల్లా). కలంపేరు 'హిమబిందు' అయినా అసలు పేరు కోటమర్తి రాధాలక్ష్మి.

సుమారు ఐదు సంవత్సరాలనుండి రచనా వ్యాసంగం చేస్తున్నాను. వలభైపైగా కథలు దిన, వార, పక్ష, మాస పత్రికలలో ప్రచురించబడ్డాయి. నా నవల 'ప్రవాహంలో ప్రయాణం' ఆంధ్రప్రభ వారపత్రికలో ప్రచురించబడింది.

పాటలు పాడటం, పుస్తకపఠనం నా హాబీలు. నేటి సమాజ పోకడలకు అనుగుణంగా వీలైనంత ఉత్తమ సాహిత్యాన్ని పాఠకులకు అందించేందుకు కృషి చేస్తున్నాను. ఇందుకు సహకరిస్తున్న పత్రికాధిపతులకు నా కృతజ్ఞతలు.''

—'హిమబిందు'